**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.01.10.2018.**

**ఆర్.టి.సి బస్సును అజాగ్రత్తగా నడిపి బైకును గ్రుద్ది ఒక వ్యక్తి మృతికి కారకుడైన డ్రైవర్‌కు సంవత్సరం జైలు శిక్ష మరియు జరిమానా**

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని కంకిపాడు పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం నెం.97/2013 సెక్షన్ 304 (ఎ) ఐ.పి.సి 134 (ఎ) (బి)** కేసులో నిందితుడైన పశ్చమగోదావరి జిల్లా, భీమవరానికి చెందిన కఠారి పానకాలరావు(40)పై ది.01.10.2018న 6వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం రుజువైనందున నిందితుడుకి సంవత్సరం జైలు శిక్ష మరియు రూ.2,500 జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి ఫిర్యాది దారుడైన గద్దె రాంబాబు(36) తనతో పాటు టాపీ పని చేసే కనుమూరి బుల్లియ్యతో కలసి ఇద్దరు బైకుపై ది.11.04.2013వ తేది విజయవాడ నుండి బయలు దేరి సొంత పనుల నిమిత్త కొర్నిపాడు వెళ్ళి తరిగి విజయవాడ వస్తూ ఉండగా మార్గమధ్యలో మధ్యహ్నం సమయంలో కంకిపాడు మండలం, కోమడిగుంట సమీపంలో కంకిపాడు నుండి భీమవరం వైపు వెళ్ళుతున్న ఆర్.టి.సి బస్సును నడుపుతున్న పై నిందితుడు అజాగ్రత్తగా బస్సును నడిపి బైకును డీకొట్టడం జరిగింది. ఈ నేపథ్యంలో వెనుక వైపున కుర్చున్న బుల్లియ్య క్రింద పడి మృతిచెందడం జరిగింది.

ఈ క్రమంలో ఫిర్యాది దారుడైన గద్దె రాంబాబు(36)ఇచ్చిన ఫిర్యాదు మేరకు కంకిపాడు పోలీస్‌స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ శ్రీ జె.ఇమానియేలు గారు కేసు నమోదు చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా ప్రమాదానికి కారకుడైన పశ్చమగోదావరి జిల్లా, భీమవరానికి చెందిన కఠారి పానకాలరావు(40)ను ది.13.04.2013న అతన్ని అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి ప్రాసిక్యూషన్ తరపున ఏపిపి శ్రీ శ్రీకృష్ణ గారు వాదనలు వినిపించగా, నిందితుడైన పశ్చమగోదావరి జిల్లా, భీమవరానికి చెందిన కఠారి పానకాలరావు(40)పై నేరం రుజువు కావడంతో 6వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ శ్రీమతి బి.పద్మ గారు, ది.01.10.18న నిందితుడికి సంవత్సరం జైలు శిక్ష మరియు రూ.2,500 జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

---xx---